అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 205. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.02.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## ఆరేండ్లలోపు పిల్లలకు అద్దాలే!

అమృత్ తెలంగాణ హైదరాబాద్ : జిల్లాలోని వైద్యఆరోగ్యశాఖ, ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఆరు నెలల వయస్సు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభించిన ఈ సర్వేలో రెండు వైద్యబృందాలుగా ఏర్పడి 36 అంగన్‌వాడీ కేంద్రాల్లో కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 4020 మంది చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 20 మందికి అద్దాలు అవసరమవుతున్నాయి. వివిధ రకాల కంటి సమస్యలతో 53 మంది, కంటి తిప్పుకుపోవడం సమస్యతో 13 మంది, కంటి పైరెప్ప వాలిపోవడం సమస్యతో ఇద్దరు, విటమిన్ ఏ లోపంతో వచ్చే గాయాలతో 29 మంది, మైయోఫియాతో 6గురు, చూపు మసకబారి ముగ్గురు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అద్దాలు అవసరమైన చిన్నారులందరికీ ఉచితంగా అద్దాలు, మందులు ఇవ్వనున్నారు.

## నిబంధనలకు ఉరి.. నోటీసులతో సరి

బంజారాహిల్స్, మే 1:అమృత్ తెలంగాణ: జీహెచ్‌ఎంసీ సర్కిల్-18 పరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, వెంకటేశ్వరకాలనీ డివిజన్ల పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. వీటిపై రోజువారీగా అనేకమంది ఫిర్యాదులు చేస్తున్నా టౌన్‌ప్లానింగ్ అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడం లేదన్న.. ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్కిల్-18 టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీతో పాటు కొంతమంది సిబ్బంది సహకారంతోనే గతంలో ఎన్నడూ లేని విధంగా బస్తీలు, కాలనీలు అనే తేడాలేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఏదైనా అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగే టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్మాణదారుడికి నోటీసు జారీ చేసి చేతులు దులుపుకొంటున్నారని ఆరోపణలు వినినిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులతో చేతులు కలపడం, నోటీసులు ఇచ్చి కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేలా సహకరించడం పరిపాటి అయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కేంద్ర ప్రభుత్వ కుల గణన ప్రకటనపై ములుగు కేంద్రంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు మంత్రి సీతక్క

అమృత్ తెలంగాణ హైదరాబాద్ బ్యూరో : దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కుల గణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం పార్లమెంటు లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వారి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను పూర్తి చేయగా, ఇప్పుడు విది లేని పరిస్థితుల్లో కేంద్రం దిగి వచ్చింది కేంద్రం కుల గణన చేపడతామని ప్రకటించడం తెలంగాణ ప్రభుత్వ ముందు చూపునకు నిదర్శనం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టినప్పుడు స్వయంగా ప్రధానమంత్రి అపహస్యం చేస్తూ మాట్లాడారు సమాజాన్ని చీల్చేందుకు, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని పార్లమెంటు ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ రాజకీయ విమర్శలు చేశారు మరి ఇప్పుడు మీరు ఎందుకు కుల గణన చేస్తామని ప్రకటించారు? మీరు కూడా సమాజాన్ని చీలుస్తున్నట్లేనా? అది కాకపోతే... ఓట్ల కోసమే కాంగ్రెస్ పై విమర్శలు చేసాము అని తప్పును ఒప్పుకొని క్షమాపణలు కోరాలి అప్పుడే మిమ్మల్ని బీసీ సమాజం నమ్ముతుంది బీసీల మీద అనగారిన వర్గాల మీద బిజెపి పెద్దలకు ప్రేమ ఏమీ లేదు తెలంగాణలో కుల గణన చేపట్టడంతో ఇతర రాష్ట్రాల్లో, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది కుల గణన తేల్చకపోతే పుట్టి మునగడం ఖాయం అన్న భయం బిజెపికి పట్టుకుంది ప్రజల డిమాండ్లకు తలొగ్గి తప్పనిసరి పరిస్థితుల్లోనే కేంద్ర ప్రభుత్వం కుల గణనకు అంగీకారం తెరపాల్సి వచ్చింది అయితే మొదట తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉంది కేంద్రము తక్షణం ఆ బిల్లుకు ఆమోదం తెలిపితే తెలంగాణలో బీసీ లకు ప్రయోజనాలు పెరుగుతాయి దాన్ని ఆమోదించకుండా.. ఆ సర్వే సరిగా జరగలేదని సన్నాయి నొక్కులు నొక్కడం తెలంగాణ అసెంబ్లీని, తెలంగాణ సమాజాన్ని అవమానపరచడమే అవుతుంది తెలంగాణ ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో పూర్తి చేసిన కుల గణన ప్రక్రియ మీద మీకు అనుమానాలు ఉంటే నివృత్తి చేస్తాం కానీ అలా కాకుండా తెలంగాణ బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదముద్ర వేయకపోతే వెనుకబడిన వర్గాల నుంచి మీరు వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తోంది ఇప్పటికే జన గణన ఆలస్యమైన నేపథ్యంలో ప్రజలకు సంక్షేమం సరిగా అందడం లేదు జనాభా పెరిగినా, ధరలు పెరిగినా కొన్ని సంక్షేమ పథకాలకు కేటాయింపులు పెరగడం లేదు 2011 జనాభా లెక్కల ప్రకారం 2013లో దేశంలో 81 కోట్ల మందికి ఆహార భద్రత చట్టం కింద రేషన్ బియ్యం పంపిణీ జరిగితే.. ఇప్పటికీ కేంద్రం కొత్త కార్డులు ఇవ్వలేదు పదేళ్లలో జనాభా పెరిగినా రాష్ట్రాలకు రేషన్ కోట కేంద్ర ప్రభుత్వం పెంచలేదు పైగా ఏవేవో సాకులు చెబుతూ కోటిన్నర మందికి కోత విధించింది

అదే జనగణన జరిపితే.. ఎంతమంది అర్హులో తేలుతుంది.

2021 లో జరగాల్సిన జనగణన నాలుగు సంవత్సరాలు ఆలస్యమైంది అందుకే



వీలైనంత తొందరగా జన గణన తో పాటు కుల గణన ప్రక్రియను పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం అట్లా కాకుండా కేవలం బిహార్ ఎన్నికల నేపథ్యంలోనే కుల గణన చేస్తామని కేంద్రం ప్రకటన చేసిందని అనుమానాలు ఉన్నాయి ఎందుకంటే బీసీ కుల గణన ప్రక్రియ ను బీహార్లో జె డి యు, ఆర్ జె డి కూటమి ప్రభుత్వం చేపడితే.. కేంద్ర బిజెపి కూలగొట్టింది అక్కడ బీసీ కులగల ప్రక్రియ ముందుకు పోకుండా ప్రభుత్వాన్ని పడగొట్టింది ఆ తర్వాత జె డి యూ తో కలిపి ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేసి బిసి బిల్లును అమలు కాకుండా చేశారు దీంతో అక్కడ బీసీలు బిజెపి మీద గుర్రుగా ఉన్నారు అందుకే కుల గణన అని కొత్త డ్రామా బిజెపి ఆడుతుందనే అపవాదులున్నాయి వాటిని చెరిపేసుకోవాల్సిన అవసరం బిజెపి మీద ఉంది కాబట్టి చిత్తశుద్ధితో కుల గణన ప్రక్రియను త్వరగా చేపట్టి పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ పక్షాన కోరుకుంటున్నాము

# మరో అంతర్జాతీయ ఆహ్వానం.. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కేటీఆర్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. “భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు” అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠ్ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను



పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠ్ తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

# రేవంత్‌కు భయపడేటోళ్లు ఎవరూ లేరు!.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మే 1 అమృత్ తెలంగాణ: రాహుల్‌గాంధీకో, రేవంత్‌రెడ్డికో భయపడి తాము కులగణన నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కులగణనపై నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రతిపక్షాలు రాజకీయ నాటకాలకు తెర లేపాయని ఆరోపించారు. దళితుడైన రామ్‌నాథ్ కోవింద్, ఎస్టీ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతి అభ్యర్థులుగా ప్రకటించినప్పుడు వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపిందని ఆయన గుర్తుచేశారు.




వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ప్రధాని మోదీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్‌దని మండిపడ్డారు. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటుందని, మరి 60 ఏండ్లు పాలించిన ఆ పార్టీ కులగణన ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత.. సమానత్వం కోసం కలిసి నడుద్దాం: కేటీఆర్


హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ‘కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీఎస్‌ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు



నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!’ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రేవంత్.. కేసీఆర్‌పై అక్కసు ఎందుకు? బీఆర్ఎస్ సభలో పేరెత్తనందుకా కోపం?

సూర్యాపేట, మే 1 అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ సభలో కేసీఆర్ తన పేరును ఉచ్చరించలేదన్న కారణంతో సీఎం రేవంత్‌రెడ్డి అక్కసు వెళ్లగక్కడంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులే ఆయన పేరు మర్చిపోతున్నారని తెలిపారు. కనీసం ఒక్కటైనా మంచి పనిచేస్తే ఎవరో ఒకరు రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గుర్తిస్తారని పేర్కొన్నారు. పదోతరగతి ఫలితాల విడుదల, బసవేశ్వర జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి అసలు విషయం పక్కన పెట్టి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ సభ జరిగిన తీరును చూసి కాంగ్రెస్ నేతల ముఖాలు వాడిపోయాయని తెలిపారు. కాంగ్రెస్





అంటే తాను ఒక్కడినేనన్న భ్రమలో రేవంత్ ఉన్నారని, ఆయనకు కాంగ్రెస్ పార్టీ కన్నా వ్యక్తిగత ప్రచారంపైనే ఆసక్తి ఎక్కువని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీని బలిదేవత అన్న మాటలు మర్చిపోయావా? అని రేవంత్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో పదవులు అనుభవిస్తూ ఆంధ్రాకు వత్తాసు పలుకడం సిగ్గుచేటని అన్నారు. ఎన్ని రోజులు సీఎం పదవిలో ఉంటాడో గ్యారెంటీ లేని రేవంత్‌రెడ్డి.. అడ్డగోలు హామీలిచ్చి అమలు చేయలేక కేసీఆర్‌పై చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముమ్మాటికీ తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే విలన్ అని పేర్కొన్నారు. 1969 ఉద్యమ సమయంలో 359 మందిని కాల్చి చంపిన పాపం కాంగ్రెస్‌ది కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ దీక్షా సమయంలో విద్యార్థుల బలిదానాలకూ కాంగ్రెస్సే కారణమని మండిపడ్డారు.

# సమ్మె చేస్తే మీకే నష్టం.. ఆర్టీసీ కార్మికులకు హ్యాండిచ్చిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక.. ప్రతిపక్ష పార్టీపై నిత్యం నోరు పారేసుకుంటూ పబ్బం గడుపుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పాలన మీద పట్టులేకపోవడంతో.. నోరుందని మాటలతోనే పూట గడుపుతూ ప్రజలను మభ్య పెడుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయని రేవంత్ రెడ్డి.. రేపటి రోజున ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ.. ప్రతిపక్ష పార్టీపై ఆరోణలు చేస్తూ పాలనను నెట్టుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ రవీంద్ర భారతి వేదికగా జరిగిన మేడే వేడుకల్లో కార్మికుల సంక్షేమానికి ఏం చర్యలు తీసుకుంటామో చెప్పకుండా.. పాత పాటే పాడుతూ కేసీఆర్‌పై మరోసారి తన అక్కసును వెళ్లగక్కారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ.. కార్మికులను ఆకర్షించేందుకు విఫల ప్రయత్నం చేశారు.

ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నా.. కార్మికులు సమ్మె ఆలోచన వీడాలి అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది. ఆర్టీసీ కార్మికులు పంతాలు,పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడుతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. మీ కోసమే ఖర్చు చేస్తాం.. ఒక్కసారి ఆలోచించండి అని రేవంత్ అన్నారు.

ఇక కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మెపోటు రాష్ట్రానికి నష్టం చేకూర్చుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. ప్రతిపక్ష పార్టీల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు. ఆర్టీసీ కార్మికులు నన్ను



నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను. ఉట్టి తెగి పడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని మాజీ సీఎం గుర్తుంచుకోవాలి అంటూ కేసీఆర్‌పై రేవంత్ నోరు పారేసుకున్నారు.

రేవంత్ రెడ్డి వెకిలి నవ్వులు

ఇక గత ప్రభుత్వం చేసిన అప్పులపై నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పారు రేవంత్ రెడ్డి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల 6500 కోట్లు మిత్తి కడుతున్నామని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు గత ప్రభుత్వం చేసిన అప్పులకి 10 వేల కోట్లు మిత్తి కడుతున్నామని మరో అబద్ధం చెప్పారు రేవంత్ రెడ్డి. రైజింగ్ తెలంగాణను ఎవరన్నా ఆపాలని చూస్తే వాళ్ల కాళ్ళు, కండ్లు, చేతులు కాలిపోతాయంటూ రేవంత్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వారు.

# తులం బంగారమేది.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్ పేట్, మే 1:అమృత్ తెలంగాణ: కల్యాణలక్ష్మి చెక్కులు సరే తులం బంగారం ఏది? ప్రతి మహిళకు ఇస్తానన్న రూ.2,500 ఏమాయే? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో మహిళలకు ఇస్తానన్న హామీలు ఎందుకు నెరవేర్చలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 83 కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆమె అందజేశారు. బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చెక్కులు తీసుకున్న ప్రతి ఒక్కరూ తులం బంగారం ఏది? అని ప్రశ్నిస్తున్నారని చెప్పారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉన్నదని స్పష్టంచేశారు. కేసీఆర్ కిట్టును ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఐకెపి సిసి మృతి...

వడ దెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఆవేదన...
పులి నారాయణ మృతి పట్ల గ్రామస్తుల దిబ్బ్రంతి...



మృతి చెందిన పులి నారాయణ ఫైల్ ఫోటో

నర్సాపూర్ జి మే 1అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తురాటి గ్రామానికిహొ చెందిన పులి నారాయణ నిర్మల్ లో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని దొంగర్గం గ్రామానికి ఓ శుభకార్యానికి వంట చేయడానికి వెళ్ళాడు. వడదెబ్బ తలగడంతో వైద్యం కోసం నిర్మల్ తరలించారు.మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రి కి తరలించారు. అక్కడినుండి మళ్లీ నిర్మల్ తరలించారు చికిత్స పొందుతూ నిర్మల్ ఆసుపత్రిలో గురువారం మృతి చెందాడు. ఐకెపిసిసిగా విధులు నిర్వహించిన పులి నారాయణ పట్ల గ్రామస్తులు దిగ్బంతి వ్యక్తం చేశారు. శుభకార్యాలకు వంటలు చేయడంలో సుప్రసిద్ధుడు ఐకెపిలో సీసీగా విధులు నిర్వహిస్తు ప్రజల మన్ననలు పొందాడు

# కుల గణన నిర్ణయం..కాంగ్రెస్ విజయం మాజీ ఎంపీ సోయం బాపూరావు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తలొగ్గిందని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. ఈ మేరకు గురువారం మీడియాకు మాజీ ఎంపీ సోయం బాపూరావు ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సామాజిక ఆర్థిక, కుల సర్వే నిర్వహించడం జరిగిందని ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగణన ఆధారంగా సామాజిక వర్గాలకు రిజర్వేషన్లతో పాటు వారి హక్కులను కాపాడాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య ఉద్యమంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయంగా సోయం బాపూరావు పేర్కొన్నారు.


# విజయం సాధించాలంటే పట్టుదల అవసరం.

## పదవ తరగతి టాపర్లకు జిల్లా కలెక్టర్ అభినందన.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కష్టపడితే ఏదైనా సాధ్యం. విజయానికి పట్టుదలే పునాది అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల, ఖానాపూర్‌కు చెందిన జాదవ్ ఈశ్వర్ 561 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవగా, భుక్యా గౌతమ్ 558 మార్కులు సాధించి ప్రతిభను చాటాడు. గురువారం జిల్లా కలెక్టర్ విద్యార్థులను స్వయంగా కలెక్టరేట్ లోని తన ఛాంబరులో శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థుల విజయం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి ఇది నిదర్శనమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం వల్లే ఈ ప్రతిభ వెలుగులోకి వచ్చింది అని వివరించారు. ఈ ఫలితాలు జిల్లా యంత్రాంగానికి నూతన ఉత్తేజానిస్తాయని పేర్కొన్నారు. కష్టపడితే ఎలాంటి లక్ష్యానికైనా చేరుకోవచ్చని, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలంటే పట్టుదలతో చదవాలంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, సీపీఓ జీవరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు భుక్యా రమేష్, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి..



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిది : ఇతర శాఖలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం అనేది గౌరవప్రదమైనది మరియు సవాళ్లతో కూడినది..:

జిల్లా పోలీస్ సిబ్బంది తో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.,

ఈ రోజు ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది తో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేకంగా కొత్తగా పోలీస్ స్టేషన్ కి పంపిన పరికరాల ఉపయోగం గురించి రివ్యూ నిర్వహించారు.

నారి శక్తి మరియు పోలీస్ అక్క ప్రోగ్రాం లమెద్ద దానిలో పాల్గొనే వారి నీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లలో వాడే ప్రతి యొక్క అప్లికేషన్ ను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండాలని తెలియజేసారు. పోలీస్ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. గత నెలలో నిర్వహించిన మెడికల్ పరీక్షల్లో బాగంగా వైద్యులు సూచించిన సలహాలు పాటించాలని సూచించారు. దొంగతనాలు జరుగకుండా నైట్ పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సాక్షులను కోర్టు లో ప్రవేశ పెట్టే ముందు వారికి అన్ని విధాలుగా బ్రీఫ్ చేసి నేర నిరూపణ చేసే విధంగా అన్ని సాక్ష్యాధారాలను కోర్టు లో ఉంచి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని తెలియజేసారు. మైనర్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ మీద శ్రద్ధ వహించి రోడ్ ప్రమాదాలను నివారించాలన్నారు. రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. వచ్చిన ప్రతి పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పిటిషన్ల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు. డ్యూటీ లో ప్రతిభ కనపర్చిన వారికి రివార్డులు కొరకు అప్లికేషన్ పంపమని చెప్పారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలి అని అన్నారు. ప్రజలకు దగ్గరై నేరాలు చేయకుండా అవేర్నెస్ ప్రోగ్రాముల ద్వారా వారిని చైతన్యపరచాలన్నారు. ఈ సెట్ కాన్ఫరెన్స్ లో ఏ.ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏ.ఎస్పి రాజేష్ మీన ఐపిఎస్, జిల్లాలోని అందరూ ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఐటీ, డి.సీ.ఆర్.బీ, మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గంజాయి పై ఉక్కు పాదం.

**గంజాయి ని ఆదిలాబాద్ జిల్లాలో కనుమరుగు చేస్తాం**

**మార్చి 10 నుండి ఇప్పటివరకు 34 కేసులు నమోదు.**

**12 కిలోల డ్రై గంజాయి, 181 గంజాయి మొక్కలు స్వాధీనం.**

**56 మంది నిందితుల అరెస్ట్.**

**జిల్లా లో ADB-NAB ద్వారా గంజాయి పై ఫోకస్.**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల నిర్వహణ ఎలాంటి సమాచారం అయినా 8712659973 అందించవచ్చు.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా ప్రజలకు మాదకద్రవ్యాలు మరియు గంజాయి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి ని పూర్తిగా నిర్మూలించేవరకు జిల్లా పోలీసు యంత్రాంగం తగిన చర్యలను చేపడుతుందని తెలిపారు.జిల్లాలో గంజాయి వర్తక దారులను, పండించే వారిని, వినియోగదారులను గంజాయి పై ఉక్కు పాదం వేసి అణచివేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువత కు మారుమూల గ్రామాలలోని ప్రజలకు గంజాయి పై అవగాహన కల్పించి మరియు వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి చైతన్యపరచడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించి వాటిని ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి సౌకర్యాలను రాకుండా జిల్లా పాలనా యంత్రాంగానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. గంజాయి వర్తకులు వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, గంజాయి సరఫరాదారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పు చేసిన ప్రతి ఒక్కరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. గత నెల పదవ తారీకు నుండి ఇప్పటివరకు జిల్లాలో 34 గంజాయి కేసులు నమోదయ్యాయి, అందులో 56 మంది నిందితులను అదుపులోకి తీసుకొని కటకటాల కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో 12 కిలోల డ్రై గాంజా మరియు 181 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ బహిరంగ మార్కెట్లో రూ 23,21,550/- ఉంటుందని తెలిపారు. అందరి సమిష్టి కృషితో ఎట్టి పరిస్థితుల్లోనూ గాంజాయ్ జిల్లాలో కనబడకుండా చేస్తాం అన్నారు. ఇప్పటివరకు జిల్లా నందు గంజాయి సాగు చేస్తూ నమోదైన నాలుగు కేసులలో నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో %ూణదీ-చీూదీ% (ఆదిలాబాద్ నార్కోటిక్ బ్యూరో) మొదలై చురుకుగా విధులు నిర్వర్తిస్తుందని, గంజాయిని పండించే వారిని వర్తకులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా గంజాయి పై మాదక ద్రవ్యాల పై ఎలాంటి సమాచారం అయినా 8712659973 నంబర్కు వాట్సఅప్ ద్వారా తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ఆదిలాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మున్సిపల్ అధికారులకు సూచించారు. గురువారం వార్డ్ ఆఫీసర్లతో మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల పథకంపై చర్చించారు. పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల అందేవిధంగా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనర్హులు ఉంటే వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు.

# ఆదిలాబాద్ పై 'అఖిల్' మార్క్ -ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ ఎస్పీగా వచ్చీ రాగానే అఖిల్ మహాజన్ తనదైన మార్క్ చూపిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి పెట్టి.. ఎక్స్ ట్రాలు చేసిన వారికి కౌన్సిలింగులు ఇప్పిస్తున్నారు. వార్నింగులు ఇస్తూ.. వినకుంటే కటకటాలే అని హెచ్చరిస్తున్నారు. నేరాల నియంత్రణకు నెలన్నర రోజుల్లోనే తనదైన శైలిలో అఖిల్ మహాజన్ వ్యవహరించగా.. ఇప్పుడు సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. రౌడీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సోషల్ మీడియాలో పోకిరీల ఆగడాలూ తగ్గిపోయాయి. దొంగలూ దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్ముందు లా అండ్ ఆర్డర్ లో ఆదిలాబాద్ జిల్లా ఫస్ట్ ప్లేస్ లో నిలిచే చాన్స్ ఉంది.

సోషల్ మీడియాపై నజర్.. కేసులు

ఆదిలాబాద్ జిల్లాపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించారు. కొత్త మండలాల ఏర్పాటుతోపాటు పట్టణాన్ని విస్తరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అభివృద్ధిలో వేగం పెరుగుతున్నది. బిజినెస్, రియల్ ఎస్టేట్ లోనూ గ్రోత్ కనిపిస్తున్నది. అయితే మరోవైపు అదే స్థాయిలో నేరాలు కనిపిస్తున్నాయి. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మోసం చేసే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చీ రాగానే శాంతిభద్రతల పరిరక్షణపై అఖిలేష్ మహాజన్ దృష్టిపెట్టారు. జిల్లా ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా రౌడీయిజాన్ని అంతం చేయాలని ప్రతిన బూనినట్టు కనిపిస్తున్నారు. సోషల్ మీడియాపై స్పెషల్ నజర్ పెట్టి.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని గుర్తించారు. అనంతరం నోట్లో కత్తులు పెట్టుకొని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన షేక్ సలీం అలియాస్ కైంచీ సలీంను అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్ లో జరిగిన హత్య కేసులో నిందితులకు అనుకూలంగా, అభ్యంతరకర పోస్టులు పెట్టిన కొత్తూరి సాయివర్ధన్, కావలే ఆశిష్, కొచ్చాడే నీలేశ్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. తల్వార్లతో ఫొటోలు దిగి వాట్సాప్ స్టేటస్ పెటుకున్న వెంకట్, నరేశ్ పై కేసు నమోదు చేశారు.

కౌన్సెలింగులు.. వార్నింగులు..

రౌడీయిజాన్ని అంతం చేయడానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా అఖిల్ మహాజన్ వ్యవహరిస్తున్నారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సబ్ డివిజనల్ పరిధిలోని రౌడీషీటర్లతో రౌడీ మేళా సమావేశం నిర్వహించి వార్నింగ్ ఇచ్చారు. జనాలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎక్స్ ట్రాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఏడాది జిల్లాలో దాదాపు 1750 కేసులు నమోదు అయ్యాయని, అనుమానాస్పదమైన, సంశయించబడిన వారూ 746 మంది, క్రమశిక్షణ లేని, నేర చరిత్ర కలిగిన 205 వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. అయితే జిల్లా కేంద్రం, పట్టణ పరిసర ప్రాంతాల్లో నేర చరిత్ర కలిగిన, అనుమానితులు కలిపి దాదాపు 385 వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. అయితే నిందితులు ఇప్పటికైనా తమ ప్రవర్తన మార్చుకోకపోతే పీడీ యాక్ట్ లు సైతం నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు సత్ప్రవర్తన కలిగి ఉంటే రౌడీషీట్లు తొలగిస్తామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ సైతం ఇచ్చారు.

శిక్షలు పడేలా..

కేసులు నమోదు చేయడమే కాకుండా.. నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడే విధంగా సాక్ష్యాల సేకరణ, ఎఫ్ఐఆర్, చార్జిషీట్ దాఖలు, న్యాయస్థానాల్లో వ్యవహరించాల్సిన తీరుపై వ్యవహరించాల్సిన తీరుపై కోర్టు డ్యూటీ, పోలీసు అధికారులకు ఎస్పీ సూచనలు చేస్తున్నారు. సాంకేతిక, వైద్య ఆధారాలను ఎలా సేకరించాలో, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరిస్తున్నారు. సాక్ష్యుల నుంచి ఎలా వివరాలు సేకరించి, నమోదు చేయాలో చెబుతున్నారు.

సైబర్ క్రైమ్స్ ను నియంత్రించేలా..

సైబర్ క్రైమ్స్ ను నియంత్రించడానికిసైతం ఎస్పీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వచ్చీ రాగానే ఆదిలాబాద్‌లో తిరుగుతున్న బిహార్లోని కతిహార్ జిల్లాకు చెందిన ఐదుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయించారు. వారి నుంచి 2,125 పాత మొబైళ్లు, 107 సిమ్‌కార్డులు, 600 మొబైల్ బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. పాత ఫోన్ల ద్వారా చాలా మంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ఆ ఫోన్లను తెలియని వారికి అమ్మొద్దని సూచించారు. అంతేకాకుండా సైబర్ నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



ఫిరోజ్ ఖాన్ సీనియర్ జర్నలిస్ట్

# క్షతగాత్రులను పరామర్శించి దగ్గరుండి స్కానింగ్, X-ray తియించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్‌బి

## క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం కలిపించిన ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఇచ్చోడ మండలం కొక్కస్ మన్నూర్ గ్రామ సమీపంలో హైవే రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారినీ రోజు మధ్యాహ్నం రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి దగ్గరుండి వైద్యం చేయించిన ఆడే గజేందర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ గారిని కలిసి మెరుగైన వైద్యం అందించాలనీ కోరారు అయన వెంట బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతా రెడ్డి, యువ నాయకులు యండి నద్దాం, మౌలానా పాల్గొన్నారు



చిన్నారిని పార్మర్స్ ఇస్తున్న ఆడే గజేందర్

# అందుబాటులో పత్తి విత్తనాలు జిల్లా పాలనాధికారి రాజర్షి షా

## గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సమీక్షలో వానాకాలానికి సంబందించిన పత్తి విత్తనాల లభ్యత గురించి కంపెనీల వారిగా డిస్ట్రిబ్యూటర్ల వారిగా అడిగి తెలుసుకుని, వ్యవసాయ శాఖకు విత్తనాల లభ్యత గురించి క్రమం తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. రానున్న వానాకాలానికి పత్తి విత్తనాల లభ్యత విరివిగా ఉందని, ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా కంపెనీల నుండి విత్తన సరఫరా ప్రణాళికను సిద్దం చేయించి రోజువారి విత్తన లభ్యతను వ్యవసాయశాఖ ద్వార ప్రజలకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ పోలీసు శాఖ సిబ్బంది తమతమ మండల పరిధిలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు వానాకాలంలో విత్తన లభ్యతా నఖిలీ విత్తనాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా మండలంలోని ట్రాన్స్పోర్ట్ ఏజన్సీలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విరివిగా తనిఖీ చేసి ఏదైనా విత్తనాలు బిల్లులు లేకుండా రవాణా చేసినచో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది ముఖ్యంగా, వ్యవసాయ అధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా షెడ్యూల్ తయారుచేసి రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల పైన నకిలీ విత్తనాలను గుర్తించడంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా గత సంవత్సరం మాదిరిగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులను గోదాములలో పటిష్ట నిఘా ఏర్పరచి ఎలాంటి బ్లాక్ మార్కెట్కు పత్తి విత్తనాలు తరలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. జిల్లాలో ఈ సంవత్సరం 4,40,000 ఎకరాలలో పత్తి పండించవచ్చని అంచనా వేయడం జరిగింది. ఇందుకు గాను 11,00,000 విత్తన ప్యాకెట్లు వివిధ కంపెనీల హైబ్రిడ్లు అవసరం కాగా, కంపెనీలు 21,60,000 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుంది కనుక ఈ సంవత్సరం పత్తి విత్తనాలు విరివిగా అందుబాటులో ఉంటాయి. వ్యవసాయశాఖ ఇట్టి విషయాన్ని రైతుల్లో తెలియజేయాలని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో,అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని ఛబ్రా, RDO వినోద్ కుమార్, DSP జీవన్ రెడ్డి,DSP IB%శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధరస్వామి, జిల్లాలోని ADA లు, తహసిల్దార్ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు

# ఇసుక వెలికితీత, రవాణా పై లైన్ డిపార్ట్మెంట్స్ ఇసుక జాయింట్ ఇన్స్పెక్షన్ పై కలెక్టరెట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు పలు సూచనలు సలహాలుచేశారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తహసీల్దార్ల పర్యవేక్షణలో సరఫరా ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల తో పాటు ప్రభుత్వపరంగా చేపట్టే నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించే విధంగా పెన్ గంగ లో ఇసుక లభ్యతపై ఇటీవల సంయుక్త పరిశీలన చే పట్టిన మైనింగ్, ఇరిగేషన్, గ్రౌండ్వాటర్, రెవెన్యూ శాఖల అధికారులు జైనథ్, భీంపూర్, తాంసి, బేల మండలాల్లోని నది పరీవాహక ప్రాంతాల్లోని . వాల్టా చట్టం అనుస రించి ఇసుక వెలికితీయాలని నిర్ణయించారు. తహ సీల్దార్ల పర్యవేక్షణలో సరఫరా ప్రక్రియ చేపట్టనున్నారని ఎంపిక చేసిన భీంపూర్ మండలం అంతర్గాంలో ఇసుక మందం 1.5 మీటర్లుగా గుర్తించిన అధికారులు గుబిడి, వడూర్, తాంసి-కే గ్రామాల్లో, అలాగే జైనథ్ మండలంలోని సాంగ్వి -కే, ఆనందపూర్, భోరజ్ మండలంలో డో ల్లరా, పెండల్వాడలో 0.5 మీటర్లుగా, బేల మండ లంలో మణియర్పూర్, సాంగిడి గ్రామాల్లో 1.5 మీ టర్లుగా ఉన్నట్లు గుర్తించారు. ఆయా గ్రామాల్లో ను0చి ఇసుకను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని ఆయా మండలాల తహసీల్దార్ల ఆధ్వర్యంలో ఉచిత ఇసుక సరఫరా చేపట్టి, ఇసుక అవసరమున్న ఇందిరమ్మ లబ్దిదారులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్లు ముందుగా సంబంధిత తహసీల్దార్లకు దరఖాస్తు చేసుకొని వారికి ప్రాధాన్యత క్రమంలో తహసీల్దార్లు వే బిల్లులు జారీ చేయడం జరుగుతుందన్నారు. వాటి ఆధారంగా నిర్దేశించిన సమయాల్లో ఇసుకను తీసుకెళ్లాల్సి ఉంటుందని ఆయా వాహనాల డ్రైవర్లకు లైసెన్స్ తో పాటు వాహనానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఇసుకను ఎక్కడికి తీసుకెళ్తున్నారనేది తహసీల్దార్ల కు తప్పనిసరిగా సమాచారంఅందించాలని ఎక్కడ డంప్ చేశారనేది వారు స్వయంగా పరిశీలిస్తారన్నారు నిబంధనలకు విరుద్ధంగా డంప్ చేసినా, నిర్దేశిత పనులకు కాకుండా ఇతర వాటికి తరలించినా చట్టప్రకారం ఆ డంప్ ను సీజ్ చేయడంతో పాటు బాధ్యుల పై చర్యలుంటాయని , అక్రమంగా రవాణా చేస్తే మొదటిసారి 5000, రెండవ సారి 15, 000 జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అంతకంటే ఎక్కువసార్లు ఇసుక ఆక్రమణలు జరిగితే నిబంధనల ప్రకారం ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు ఇసుక అవసరమున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల పక్షపాతి కేసీఆర్



సీసీసీ నస్పూర్, మే 1:అమృత్ తెలంగాణ: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని, ఈ మేరకు సింగరేణి కార్మికులకు అనేక హక్కులు కల్పించారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్రావు పేర్కొన్నారు. గురువారం సీసీసీ నస్పూర్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నస్పూర్కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్రావు, టీబీజీకేఎస్ యూనియన్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్రెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, నడిపల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్రావు, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, తదితరులు పాల్గొని చికాగో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి పోరాట ఫలితంగానే కార్మికులకు అనేక హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. గత సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, అన్వేష్రెడ్డి, గడ్డం మహిపాల్రెడ్డి, ఎండీ లాలా, తొంగల రమేశ్, గొర్ల సంతోష్, మేరుగు పవన్, వంగ తిరుపతి, మారం ఉత్తేజ్రెడ్డి, బుద్ది ప్రసాద్, వెంకట్రెడ్డి, ఉప్పల సంపత్, దుర్గం రవికుమార్, మేడం తిరుపతి, గడ్డం సుధాకర్, గురుమూర్తి, వెంగల కుమారస్వామి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంలో కూతుళ్లకు సమ ప్రాధాన్యం కల్పించాలి



కోరుట్ల, మే 1:అమృత్ తెలంగాణ: తల్లిదండ్రులు తమ కూతుళ్లపై వివక్ష చూపకుండా కుటుంబంలో సమ ప్రాధాన్యం కల్పించాలని సీడీపీవో మణెమ్మ, మహిళ సాధికారత కేంద్రం ప్రతినిధులు గౌతమి, స్వప్న అన్నారు. పట్టణంలోని అంగన్వాడీ అర్బన్ సెక్టార్లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళ సాధికారతపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. బాలికలను బాలురతో సమానంగా పోషించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ఆరోగ్యం, చదువుపై శ్రద్ధ వహించి తమ పిల్లలు క్రమశిక్షణతో ఎదిగే విధంగా చూడాలన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవాలని, బాల్య వివాహం చేయడం ద్వారా బాలిక తన హక్కులను కోల్పోతుందన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మిషన్ శక్తి, మహిళా సాధికారత, సఖి కేంద్రం 181, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖి కేంద్రం 181, సైబర్ క్రైం 1930, వయోవృద్ధుల హెల్ప్ లైన్ 14567, వివిధ రకాల సేవల అవశ్యకతపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ భారతి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ అనురాధ, మానస, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించండి ...వీరాపూర్లో రైతుల ఆందోళన



రాయికల్, మే 1 :అమృత్ తెలంగాణ: వరి కోతలు ప్రారంభమై నెల రోజులైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదంటూ రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉప్పుమడుగు -ఆలూర్ ఎక్స్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యాన్ని ధోబీఘాట్ వద్ద కుప్పలు పోసి చాలా రోజులవుతున్నా అధికారులు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని మండిపడ్డారు. అకాల వర్షాలు పడి ధాన్యం తడిస్తే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా సహకార అధికారి సీహెచ్ మనోజ్ కుమార్, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం ధర్నా చేస్తున్న స్థలానికి చేరుకొని వారితో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపి ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు ప్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి, వైస్ చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, రైతులు దిండిగాల రామస్వామి, మాద రాజేశం, ముకెర నరేశ్, మల్లిక్ అహ్మద్, వెంకటేశ్, మహిపాల్, గంగాధర్, ఇస్మాయిల్, పల్లి మల్లయ్య, రాయమల్లు, భూమయ్య ముత్యాలు, అంజయ్య, నర్సయ్య, రాజు పాల్గొన్నారు.

# కుల గణనకు తెలంగాణయే మోడల్.. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్



చిగురుమామిడి, మే 1:అమృత్ తెలంగాణ: జనాభా లెక్కల్లో కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర కెబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ స్వాగతిస్తున్నామన్నారు. మండల కేంద్రములో ఆయను గురువారం విలేకరులతో మాట్లాడారు. దేశంలో కుల జనాభా తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల్లో కుల గణన ప్రధానాంశంగా ప్రచారం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయన్నారు. బీసీ సంఘాలు కేంద్రం కుల గణన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో గత మాసములో జంతర్ మంతర్ లో జరిగిన అఖిల పక్ష మహా ధర్నాతో పాటు అనేక పోరాటలతో కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి మేరకు ఎట్టకేలకు కుల గణన చేపట్టడం హర్షనీయమని ఆయన అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీతో పాటు బీసీ సంఘాల పోరాట ఫలితమన్నారు. దేశములోని ఓబీసీలు, బీసీలు సామాజికంగా రాజకీయం, ఆర్థికంగా బలోపేతం కావడం విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేసిందన్నారు. అలాగే సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్ మించకూడదనే నిబంధనను పార్లమెంట్ తీర్మానముతో సడలించాలన్నారు. కుల గణనకి నిర్దిష్ట కాల పరిమితి నిర్ణయించాలని, గణన నిర్వహణకు తగిన బడ్జెట్ కేటాయించాలని సత్వరమే కులగణన ప్రక్రియ పూర్తయ్యేందుకు చిత్తశుద్ధితో తగిన కార్యాచరణ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రెసిడెంట్ శ్రీరామోజు రాజకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, బీసీ సంఘ నాయకులు పెసరు శ్రీనివాస్, పోతర్ల శివాంజనేయులు, చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే.. 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్'.. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్,మే1:అమృత్ తెలంగాణ: సమస్యల పరిష్కారానికే "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" వాహనాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో వాహనాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి అనురాధతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఓట్లు అడిగేందుకు వచ్చినప్పుడు ప్రజలు అనేక సమస్యలు చెప్పుకున్నారని, వాటిలో కొన్ని తీర్చేవి కొన్ని తీర్చనివి ఉన్నావన్నారు. అయితే చాలామంది తమ సమస్యల పరిష్కారానికి ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియని అయోమయంలో ఉంటారని అలాంటి వారి కోసం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ వాహనంతో పాటు ప్రత్యేక ఆప్ రూపొందించినట్లు చెప్పారు. ఆ యాప్ లో తమ సమస్యలను విన్నవిస్తే తమ టీం తో పాటు అధికార గణం ఫాలోఅప్ చేసి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. సామాన్య ప్రజలు వ్యయప్రాయాసాలకోర్చి తన వద్దకు రావలసిన అవసరం లేదన్నారు. ఫోన్లో ఆ యాప్ ద్వారా ఫిర్యాదు చేసిన తనకు విన్నవించినట్లేనని స్పష్టం చేశారు. తన స్థాయి కాని సమస్యలను ఉన్నతాధికారులు, మంత్రులు, సీఎం దృష్టికి తీసుకెళ్లైన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గుండ్లపల్లి లో గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావు బతుకుల్లో ఉన్న తన తండ్రిని బతికించుకునేందుకు ఓ కొడుకు తనకు వాట్సాప్ లో చేసిన మెసేజ్ లే ఈ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమ రూపకల్పనకు ప్రేరణ ఇచ్చాయని పేర్కొన్నారు. సమస్యల వినతి ఎలా చేయాలో ప్రజలకు అర్థమయ్యేలా ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా 90శాతం సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మానకొండూరు ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలోనే ప్రథమంగా కవంపల్లి సత్యనారాయణ ప్రత్యేక కార్యక్రమం తీసుకువచ్చారని దీని సక్సెస్ కు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, ఏవో సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ గౌడ్, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేష్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి




హైదరాబాద్, మే 1అమృత్ తెలంగాణ: అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్మికలోకానికి పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలని కోరారు. గురువారం బంజారాహిల్స్లోని తన నివాసంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి.. పలు కార్మిక సంఘాల నాయకులను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని ఆరోపించారు. వీటి రద్దుకోసం సంఘటితంగా ఉద్యమించాలని ఉద్బోధించారు. భూమి లేనివారిని ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. పనుల్లో పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారని, వేతనాల్లో వ్యత్యాసం ఉండకూడదని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూప్సింగ్, అంగన్వాడీ, ఆశ, వీఏవో యూనియన్ల రాష్ట్ర అధ్యక్షురాళ్లు ఆడెపు వరలక్ష్మి, సంతోషి, మాధవి, ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, శ్రీనివాస్, నారాయణ, మిట్టపల్లి సురేందర్, సందీప్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇందిరమ్మ' లొల్లిపై.. ఇంటెలిజెన్స్ నిఘా!

హైదరాబాద్, మే 1 అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్లను కేవలం కాంగ్రెస్ పార్టీ వారికే కేటాయిస్తున్నారంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనల హోరు మొదలైంది. దీంతో రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ వర్గాలు ఎక్కడి నిరసనలను అక్కడే తొక్కిపట్టే ప్రయత్నం చేస్తున్నాయి. గ్రామాల్లో ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు తమకు రాలేదని ఆందోళనలు చేసినా, నిరసన తెలిపినా వెంటనే 'ఇక చాలు ఆపండి' అంటూ ఇంటెలిజెన్స్ సిబ్బంది నుంచి కాల్స్ వస్తున్నాయని ప్రజలు చెప్తున్నారు. ఎవరైనా వాట్సాప్ గ్రూపుల్లో ఆవేశంగా పోస్టులు పెడితే వెంటనే..

'మీరు పెట్టిన పోస్టును తక్షణమే డిలీట్ చేయండి. లేకపోతే చట్టపరంగా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది' అంటూ ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి బెదిరింపులు వస్తున్నాయని పలువురు వాట్సాప్ యూజర్లు చర్చించుకుంటున్నారు. నిరసన తెలిపే వారికి నేరుగా ఫోన్ చేస్తున్న పోలీసులు.. గ్రామాల వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టకుండా స్థానిక కలెక్టరేట్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నట్టు సమాచారం. ఈ విధంగా పోలీసుల నుంచి కాల్స్ వస్తుండటంతో తమ వాట్సాప్ గ్రూపులపై ఇంటెలిజెన్స్ వర్గాలు నిఘా పెట్టాయని భావిస్తున్న గ్రూపు అడ్మిన్లు 'అనుమానిత నంబర్ల'ను తమ గ్రూపుల నుంచి తొలగిస్తున్నట్టు తెలిసింది.

# ఏ పథకం అమలవుతున్నదో చెప్పాలి ?



ఖలీల్‌వాడి, మే 1 :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పాలనలో అసలు ఏ పథకం అమలువుతున్నదో చెప్పాలని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి..సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్, 24 గంటల కరెంట్, చేప పిల్లలు, గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా,క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లు, దళిత బంధు, దూప దీప నైవేద్యం, వేద పండితులకు గౌరవ భృతి తదితర పథకాలను అమలుచేస్తున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను చర్చకు రమ్మనే స్థాయి రేవంత్‌కు లేదని స్పష్టం చేశారు. జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి అవుట్ సోర్సింగ్ సీఎం అని పేర్కొన్నారు. ఆయనది ఒరిజినల్ కాంగ్రెస్ బ్రాండ్ కాదని, అసలు అడ్రస్ ఆర్ఎస్ఎస్ అని, కరెప్ట్ కోసం కాంగ్రెస్‌కు షిఫ్ట్ అయ్యాడని విమర్శించారు. చంద్రబాబుకు రేవంత్ ముద్దుల చిట్టినాయుడు అని, బడేబాయ్ మోదీకి ఇష్టమైన చోటేబాయ్ అని అన్నారు. సీఎం కావడానికి రేవంత్ ఆడని అబద్ధం లేదని, చేయని మోసం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ, చంద్రబాబుకు మొక్కి, ఒర్జినల్ కాంగ్రెస్ నేతలను తొక్కి సీఎం సీట్లో కూర్చున్నాడని అన్నారు. చీమలు పెట్టిన పుట్టలోకి దూరిన పాము అని పేర్కొన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జెంటిల్ మ్యాన్ అని, రేవంత్ మెంటల్ మ్యాన్ అన్నారు.

ఆంధ్ర భజనలో ఆరితేరిన పీసీసీ చీఫ్

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆంధ్ర భజన చేయడంలో ఆరితేరిండని ఎద్దేవా చేశారు.తెలంగాణ రైతులకు ఆంధ్రోళ్లు వ్యవసాయం చేయడం నేర్పారని పీసీసీ చీఫ్ అవమానించారని మండిపడ్డారు. ఇంకా నయం మన గౌడన్నలకు కూడా కల్లు గీయడం ఆంధ్రోళ్లే నేర్పించారనలేదన్నారు. రేవంత్‌రెడ్డిది టీడీపీ భజన, చంద్రబాబు జపమన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం ఇచ్చింది టీడీపీ అంటాడని, తెల్లన్నం తింటుంటే ఎన్టీఆర్, హైటెక్ సిటీ చూస్తే చంద్రబాబు గుర్తుకొస్తున్నాడంటున్నాడని అన్నారు. రేవంత్‌రెడ్డి ఎప్పటికైనా అన్నం పెట్టిన కాంగ్రెస్ చేతికి సున్నం పెట్టడం ఖాయమన్నారు.

రేవంత్ ఎప్పటికైనా తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదమని హెచ్చరించారు. ఇకనైనా ఆంధ్ర భజన మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని జీవన్‌రెడ్డి హితవు పలికారు. సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్, పార్టీ నాయకులు రాంకిషన్‌రావు, సత్యప్రకాశ్, సుజిత్‌సింగ్ ఠాకూర్, పూజా నరేందర్, పోల సుధాకర్, సుంకరి రవి, రాజేశ్వర్‌రెడ్డి, శంకర్, రాజన్న, మోహన్, రజనీష్, రవి, నవీన్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభతో రేవంత్ మైండ్ బ్లాక్

బీఆర్ఎస్ సభ చూసి రేవంత్ మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. సభకొచ్చిన జనాన్ని చూసి లాగు తడుపుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణ విలన్ అన్నందుకే కేసీఆర్ మీద పడి ఏడుస్తున్న రేవంత్.. మరి సోనియాగాంధీని బలిదేవత అన్నప్పుడు సిగ్గు లేదా ? అని ప్రశ్నించారు. రేవంత్‌కు ఆయన కుటుంబ సౌఖ్యం తప్ప తెలంగాణ ముఖ్యం కాదన్నారు. సభలో కేసీఆర్ తన పేరు ఉచ్చరించలేదని అక్కసు పెంచుకున్నాడని అన్నారు.

ప్రజలే రేవంత్ పేరు ఉచ్చరించడంలేదని, చివరకు మంత్రులు జూపల్లి, పొన్నం, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ కూడా పలు సందర్భాల్లో రేవంత్‌రెడ్డి పేరు మరిచిపోయారని గుర్తుచేశారు. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కూడా రేవంత్ పేరు గుర్తుకు రాలేదన్నారు. ఎక్కడైనా ఆయన పేరెత్తితే జనమే కొట్టేట్టున్నారని పేర్కొన్నారు. పేరు చెప్పని వారిపై కక్ష సాధిస్తున్నాడని ఆరోపించారు. ఇదొక మానసిక రోగమని, రాహుల్‌గాంధీ వెంటనే రేవంత్‌ను దవాఖానలో చేర్పించాలని సూచించారు. చరిత్ర గతినే మార్చిన కేసీఆర్‌పై అవాకులు చెవాకులా పేలితే ఊరుకునేది లేదన్నారు.

రేవంత్‌కు రాజకీయ సమాధి కట్టడానికి కొడంగల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహించాలని, ఎవరు ఎవరికి సమాధి కడతారో తెలుస్తుందన్నారు. కేసీఆర్ తత్వం అభివృద్ధికి పునాది అని, రేవంత్ తత్వం అభివృద్ధికి సమాధి అని పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడమంటే మళ్లీ తెలంగాణను ఆంధ్రలో కలపడమేనని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చేరిపేయడం ఎవరి తరం కాదన్నారు. రేవంత్‌రెడ్డికి పెట్టడానికి చేతులు రావని, కానీ తిట్టడానికి బూత్ లోస్తాయన్నారు.

# ఆగని ఇసుక దందా !



బిచ్కుంద, మే 1:అమృత్ తెలంగాణ: జిల్లాలో ఇసుక దందా జోరుగా సాగుతున్నది. ఇసుకాసురులకు అడ్డాఅదుపులేకుండా పోతున్నది. కామారెడ్డి జిల్లా బిచ్కుందలో రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. మండలంలోని హస్గుల్, పుల్కల్, ఖత్గాం గ్రామాల శివారులోని మంజీర పరీవాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల పేరిట అనుమతులు తీసుకుంటూ ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రైవేట్‌గా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. జుక్కల్ నియోజక వర్గంలోని బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, పెద్ద కొడప్‌గల్, పిట్లం, డోంగ్లి, నిజాంసాగర్ మండలాల్లో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల కోసం వారంలో మూడురోజులు పుల్కల్ మంజీర నుంచి ఇసుకను తరలించడానికి తహసీల్ ఆఫీస్ నుంచి అనుమతులు తెచ్చుకుంటున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇసుక తవ్వకాలు చేపట్ట వచ్చు. వేబిల్లును ఒక ట్రిప్పుకు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. కానీ ఒకే వేబిల్లుపై అనేక ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు.

పుల్కల్, హస్గుల్ మంజీర నుంచి ఉదయం డంపు చేసి, రాత్రివేళ టిప్పర్ల ద్వారా హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. గత శనివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమతులు లేకుండా తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలిస్టేషన్‌కు తరలించారు. పట్టించుకోని అధికారులు ఫిర్యాదులు అందిన సందర్భాల్లో తప్ప, మిగితా సమయాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయల్లో గండి పడుతున్నది. దీనిపై రెవెన్యూ, మైనింగ్, పోలీసుశాఖల నిఘా కరువైంది. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను మండలవాసులు కోరుతున్నారు.

ఇసుకాసురులపై కఠిన చర్యలు

ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. జుక్కల్ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల కోసం మండలంలోని పుల్కల్ మంజీర నుంచి మంగళ, గురు,

శనివారాల్లో అనుమతులు ఇస్తున్నాం. ప్రైవేటుగా ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే డీడీ తీసి అనుమతులు పొందవచ్చు. ప్రజల్లో అవగాహన కల్పించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే మాకు సమాచారం ఇవ్వాలి. -వేణుగోపాల్, తహసీల్దార్

# కార్మికశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




వినాయక్‌నగర్, మే 1:అమృత్ తెలంగాణ: ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అమలుచేస్తున్న పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జీవీఎన్ భరతలక్ష్మి అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవా సదన్‌లో మేడే సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు కార్మికుల దరి చేరాలని సూచించారు. అదనపు జడ్జిలు ఆశాలత, హరీశ మాట్లాడుతూ.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్మికుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయభాస్కర్‌రావు, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సాయారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్‌రాజు, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, సంస్థ పర్యవేక్షకురాలు శైలజారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్



కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప 'మసూద' సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత 'బలగం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ 'ఉస్తాద్' సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. బాలీవుడ్, హాలీవుడ్ కనెక్షన్! ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది.

# చిరు సాబ్.. ఏజ్ పెరుగుతుందా? తగ్గుతుందా?



బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఎన్నో అవార్డులు.. మరెన్నో ఘనతలు.. ఇంకెన్నో రివార్డులతో ఎప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించి మెప్పించారు. తన యాక్టింగ్, వేరే లెవెల్ డ్యాన్స్ తో ఒక బ్రాండ్ గా ఎదిగిన ఆయన.. ఇప్పటికీ కుర్ర హీరోలకు గట్టిపోటీనిస్తూ దూసుకుపోతున్నారు. ఆరు పదుల వయసులో కూడా ఇంకా కుర్రాడిలాగే కనిపిస్తుంటారు చిరు. ఎప్పటికప్పుడు ఫొటో షూట్స్ తో సందడి చేస్తుంటారు. తన యంగ్ లుక్స్ తో ఆకట్టుకునే చిరు లేటెస్ట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సింపుల్ అండ్ మోడ్రన్ డ్రెస్ వేసుకున్న ఆయన.. గార్డెన్ లో కిర్రాక్ పోజులు ఇచ్చారు. బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. వయసు పెరుగుతుందో.. తగ్గుతుందో అర్థం కావడం లేదని అంటున్నారు. సింపుల్ సూపర్బ్ అని చెబుతున్నారు. యంగ్ జనరేషన్ కు ఆయన అన్ని విషయాల్లోనూ ఇన్స్పిరేషన్ అని అంటున్నారు. ఇక చిరు సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం విశ్వంభర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో బింబిసార ఫేమ్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. నిజానికి సంక్రాంతికి సినిమా రిలీజ్ కావాల్సి ఉన్నా పలు కారణాల వల్ల వాయిదా పడింది.






మేఘాశుక్లా హాట్ ఇన్ వైట్

# స్టార్ హీరోయిన్ స్టన్నింగ్ లుక్ వైరల్ శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్



పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్ పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. తనకు 2024 తీపి చేదుగుళికల మిశ్రమం. మరోవైపు లక్షలాది మంది ఫాలోవర్స్ తో సోషల్ మీడియాల్లో టాప్ స్టార్ గా వెలిగిపోతోంది జాకీ. ఇంతకుముందు ప్రభాస్ సాహెూ లోను జాక్విలిన్ ప్రత్యేక గీతంలో నర్తించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అక్షయ్ కుమార్ హౌస్ ఫుల్ 5 చిత్రంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. ఇప్పుడు నటుడు సోనూసూద్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఫతేలో నటించింది. ఇది సోనూ, జాకీ ఇద్దరికీ కొత్త ఎత్తులకు తీసుకెళ్లే హై ఆక్టేన్ యాక్షన్ చిత్రం అని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ సోమవారం ఆవిష్కరించారు. ఇందులో జాక్వెలిన్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలలో జాక్విలిన్ ఎనర్జీ అందరి దృష్టిని ఆకర్షించింది. ట్రైలర్ లాంచ్‌లో మాట్లాడుతూ, జాక్వెలిన్ తన సహనటుడు, దర్శకుడు సోనూతో కలిసి పనిచేసిన అనుభవం గురించి వెల్లడించింది. కథ విన్నప్పుడే సోనూ కళ్లలో నాపై చాలా నమ్మకం కనిపించింది. దర్శకుడిగా అతడి అభిరుచిని చూశాను. అందుకే ఈ చిత్రం చేయాలని భావించాను అని జాక్వెలిన్ గుర్తుచేసుకుంది. చాలా ఫ్రెష్ గా ఉండే పాత్రలో నటించాను. ఈ సినిమా కథనం చాలా శక్తివంతంగా ఉంటుందని కూడా జాకీ చెప్పింది. సోనూ సూద్‌తో కలిసి పని చేయడం అద్భుతమైన శక్తిని ఇచ్చిందని దర్శకుడిగా అతడు చక్కని పాత్రను పోషించాడని కూడా కితాబిచ్చింది. ఈ లెజెండ్ సోను దర్శకత్వంలో నటించడం చాలా భిన్నమైన అనుభవం. నాలో ఉన్న బెస్ట్ ని బయటకు తీసుకురావడానికి నిబద్ధతతో పని చేసాడని జాకీ ప్రశంసించింది.